క్లుప్తంగా

నేడు విద్యుత్‌కు అంతరాయం

హసన్‌పర్తి: చింతగట్టు సబ్‌స్టేషన్ పరిధిలోని పలు గ్రామాల్లో సోమవారం సాయంత్రం 5గంటల నుంచి సాయంత్రం 6.30 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు ఏడీ గంగారెడ్డి తెలిపారు. కాకతీయ నగర్, సత్యసాయి కాలనీ, భీమారం, కనకదుర్గ కాలనీ, యాదవనగర్‌లో విద్యుత్ సరఫరా ఉండదని పేర్కొన్నారు. అలాగే, దేవన్నపేట, బలరాంనాయక్ తండాల్లోని వ్యవసాయ బావులకు సాయంత్రం 4గంటల నుంచి సాయంత్రం 6గంటల వరకు విద్యుత్ అంతరాయం ఉంటుందని తెలిపారు.

తల్లిదండ్రులకు యువతి అప్పగింత

ఖిలా వరంగల్: ఇంటిలో నుంచి బయటికి వెళ్లిపోయిన యువత ఆచూకీ తెలుసుకుని తల్లిదండ్రులకు ఆదివారం రాత్రి అప్పగించినట్లు ఇన్‌స్పెక్టర్ మల్లయ్య తెలిపారు. వరంగల్ శివనగర్‌కు చెందిన ఓరుగంటి శ్రీనివాస్ కుమార్తె రక్షిత శనివారం ఉదయం ఇంటిలో నుంచి బయటి వెళ్లి ఇంటికి తిరిగి రాలేదు. ఆమె ఆచూకీ లభించకపోవడంతో మిల్స్ కాలనీ పోలీస్ స్టేషన్‌లో శ్రీనివాస్ ఫిర్యాదు చేశారు. ఆమె ఆచూకీ తెలుసుకుని తండ్రి శ్రీనివాస్‌కు రక్షితను పోలీసులు అప్పగించారు. కార్యక్రమంలో ఎస్సై గోవర్ధన్, మున్నీరిల్లా, కానిస్టేబుళ్లు పాల్గొన్నారు.

పర్యావరణ పరిరక్షణకు సైకిల్ ర్యాలీ



విద్యారణ్యపురి: పర్యావరణాన్ని పరిరక్షించాలని కోరుతూ హనుమకొండలో సైకిల్ వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో పబ్లిక్ గార్డెన్ నుంచి రాంనగర్ వరకు ఆదివారం సైకిల్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా సైకిల్ వాకర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు జంగా గోపాల్‌రెడ్డి మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత అని గుర్తుచేశారు. కార్యక్రమంలో అసోసియేషన్ సెక్రటరీ అనంత్, కోశాధికారి రమేష్, ఉపాధ్యక్షుడు ఎం.నర్సయ్య, బాధ్యులు అలీ, సత్యనారాయణ, రాములు, రాము, రవి, రాజమౌళి, జయప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

వాకర్స్ అసోసియేషన్ బాధ్యులకు సన్మానం



కాజీపేట: కాజీపేట 61వ డివిజన్ వడ్డేపల్లి ట్యాంక్‌బండ్‌పై వాకర్స్ ఇంటర్నేషనల్ -303 సంఘం విస్తృత స్థాయి సమావేశం ఆదివారం జరిగింది. ఈ సందర్భంగా పలు తీర్మానాలు చేసి ఏకగ్రీవంగా ఆమోదించారు. సంఘం జిల్లా డిస్ట్రిక్ట్ గవర్నర్ పి.ఎల్లాగౌడ్, చీఫ్ కోఆర్డినేటర్ లక్ష్మీనారాయణ, ఎలక్ట్ గవర్నర్ కూరాకుల భారతిని వాకర్స్ అసోసియేషన్ సభ్యులు సన్మానించారు. కార్యక్రమంలో బొల్లెపల్లి రాజేశ్వర్, మహమూద్ అలీ, మెజీషియన్ శ్రీనివాస్ రెడ్డి, ఎస్.సారయ్య, రవీందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఆపిల్ ప్లేస్కూల్ వార్షికోత్సవం



కాజీపేట రూరల్: కాజీపేట బాపూజీనగర్‌లోని ఆపిల్ ప్లేస్కూల్ తృతీయ వార్షికోత్సవాన్ని శనివారం రాత్రి ఘనంగా నిర్వహించారు. ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి సతీమణి నీలిమ, ట్రాఫిక్ ఎస్సై రావెల రామారావు, పంజ కల్పన పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు, వారి తల్లీదండ్రులకు విద్య సంబంధ అంశాలపై పలు సూచనలు చేశారు. ఆపిల్ ప్లే స్కూల్ సేవలను కొనియాడారు. అనంతరం స్కూల్ డైరెక్టర్ గందమల్ల రాజు, ప్రిన్సిపాల్ రమాదేవి మాట్లాడుతూ ఆపిల్ ప్లే స్కూల్‌లో విద్యార్థులకు విలువలతో కూడిన నాణ్యమైన విద్యను అందిస్తున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో విద్యార్థులు, స్థానికులు పాల్గొన్నారు.

ఆయా పార్టీల ఫ్లెక్సీల తొలగింపు

ఎల్కతుర్తి: పార్లమెంట్ ఎన్నికల కోడ్ సందర్భంగా ఆదివారం భీమదేవరపల్లి, ఎల్కతుర్తి మండల కేంద్రాల్లోని పలు పార్టీలకు చెందిన వాల్‌పోస్టర్లు, ఫ్లెక్సీలను అధికారులు తొలగించారు. అలాగే, గోడలపై రాసిన రాతలను గ్రామ పంచాయతీ సిబ్బంది చెరిపేశారు. ప్రతి ఒక్కరూ ఎన్నికల నిబంధనలు పాటించాలని అధికారులు సూచించారు. నిబంధనలు ఉల్లంఘిస్తే చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని అధికారులు హెచ్చరించారు.

శాయంపేట : ఎన్నికల కమిషన్ నోటిఫికేషన్ విడుదలతో ఎన్నికల కోడ్ అమలు కావడంతో ప్రభుత్వ కార్యాలయాల ఎదుట ఏర్పాటు చేసిన వివిధ పార్టీలకు చెందిన ఫ్లెక్సీలను పంచాయతీ సిబ్బందితో శాయంపేట పంచాయతీ కార్యదర్శి మడికొండ రత్నాకర్ తొలగింపజేశారు. తహసీల్దార్, ఎంపీడీఓ కార్యాలయం, బస్టాండ్ ఎదుట, అంబేడ్కర్ సెంటర్‌లో ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలను తొలగించారు.

వర్గ దోపిడీ ఉన్నంత కాలం పోరాటాలే

హసన్‌పర్తి: ప్రపంచంలో వర్గ దోపిడీ ఉన్నంతకాలం ఎర్రజెండా పోరాటాలు కొనసాగిస్తుందని సీపీఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు తక్కళ్లపల్లి శ్రీనివాస్ రావు అన్నారు. హసన్‌పర్తి మండల సీపీఐ విస్తృత స్థాయి సమావేశాన్ని ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశ సంపదను ఎలక్టోరల్ బాండ్ల పేరుతో పరోక్షంగా పాలకులు దోచుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయా పార్టీలకు చెందిన నాయకులు, కార్యకర్తలు సీపీఐలో చేరారు. సీపీఐ మండల కార్యదర్శి శ్యాంసుందర్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో భారత జాతీయ మహిళా సమాఖ్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నేదునూరి జ్యోతి, భారత్ బచావ్ జిల్లా కార్యదర్శి దుమ్మాటి ప్రవీణ్, సీపీఐ మండల సహాయ కార్యదర్శి ఎల్లేష్, నాయకులు మోతె లింగయ్య, రాజమౌళి, భిక్షపతి, పుట్ట మనోజ్‌కుమార్, రాజు, విశాల్, పుట్ట నితిన్, బన్నీ పాల్గొన్నారు.



న్యూశాయంపేట: మాట్లాడుతున్న శ్రీనివాస్‌రావు

పేదల కోసం కమ్యూనిస్టుల పోరాటం

న్యూశాయంపేట: పేదల కోసం పోరాడేది కమ్యూనిస్టులు మాత్రమేనని, ఎర్రజెండా పోరాటాలతోనే ప్రజా సమస్యల పరిష్కారం సాధ్యమని సీపీఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు టి.శ్రీనివాస్‌రావు అన్నారు. పేదల సంక్షేమం కోసం నిత్యం పోరాడుతూ ఉంటామన్నారు. హసన్‌పర్తి మండలంలోని సుబ్బయ్యపల్లి గ్రామం నుంచి పలు పార్టీలకు చెందిన 20మంది కార్యకర్తలు సీపీఐ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా హనుమకొండ బాలసముద్రంలోని పార్టీ కార్యాలయంలో వారికి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో నాయకులు జ్యోతి, కే.భిక్షపతి, ఎం.లింగారెడ్డి, ఎల్లేశ్, రాజమౌళి, ఎం.భిక్షపతి, శ్యాంసుందర్‌రెడ్డి పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీలో పలువురి చేరిక



హసన్‌పర్తి: రేవంత్‌రెడ్డిని కలిసిన సురేందర్‌గౌడ్



కాంగ్రెస్‌లో చేరుతున్న కార్పొరేటర్ రాములు

హసన్‌పర్తి: వర్ధన్నపేట నియోజకవర్గ పరిధిలోని ముగ్గురు కార్పొరేటర్లు కాంగ్రెస్ తీర్థం పుచ్చుకోనున్నారు. 55వ డివిజన్ కార్పొరేటర్ జక్కుల రజిత, 56వ డివిజన్ కార్పొరేటర్ సిరంగి సునీల్‌కుమార్, 65వ డివిజన్ కార్పొరేటర్ దివ్యరాణితో పాటు మాజీ కార్పొరేటర్లు జక్కుల వెంకటేశ్వర్లు, గుగులోతు రాజునాయక్ కూడా కాంగ్రెస్‌లో చేరడానికి నిర్ణయించారు. మాజీ ఎమ్మెల్యే అరూరి రమేష్‌కు వీరు అతి సన్నిహితులు. అరూరి రమేష్ వారిని బీజేపీలోకి ఆహ్వానించినప్పటికీ వారు కాషాయ కండువా కప్పుకోవడానికి అంగీకరించలేదు. దీంతో రెండు రోజుల క్రితం ఎమ్మెల్యే కేఆర్.నాగరాజు, కార్పొరేటర్లు, నాయకుల మధ్య చర్చలు జరిగాయి. హైదరాబాద్‌లోని గాంధీ భవన్‌లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిసి పార్టీలో చేరనున్నారు. భీమారం మాజీ ఉపసర్పంచ్, ఎర్రగట్టు వేంకటేశ్వర స్వామి దేవస్థాన మాజీ చైర్మన్ సురేందర్‌గౌడ్ తిరిగి కాంగ్రెస్ పార్టీలో చేరారు. పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి ఆధ్వర్యంలో రేవంత్‌రెడ్డిని కలిసి కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నారు.

కాంగ్రెస్‌లో చేరిన కార్పొరేటర్ రాములు

కాజీపేట: వరంగల్ గ్రేటర్ మున్సిపల్ కార్పొరేషన్ 61వ కార్పొరేటర్ ఎలకంటి రాములు శనివారం రాత్రి సీఎం రేవంత్ రెడ్డి సమక్షంలో బీఆర్‌ఎస్ పార్టీకి రాజీనామా చేసి కాంగ్రెస్ పార్టీలో చేరారు. వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే, డీసీసీ అధ్యక్షుడు నాయిని రాజేందర్‌రెడ్డి సమక్షంలో రాములు తన అనుచర వర్గంతో కలిసి పార్టీలో చేరారు. కార్యక్రమంలో సర్వర్ పాషాబాబా, కోరబోయిన శ్రావణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

వెంకన్న బ్రహ్మోత్సవాలు ప్రారంభం

కాజీపేట: కాజీపేట 61వ డివిజన్ చైతన్యపురి కాలనీలో గోదాదేవి, పద్మావతి సమేత వేంకటేశ్వరస్వామి 22వ బ్రహ్మోత్సవాలు వేదపండితుల మంత్రోచ్చరణల మధ్య ఆదివారం లాంఛనంగా ప్రారంభమయ్యాయి. వేద పండితుల ఆధ్వర్యంలో రుత్విక్కులు స్వస్తివాచనం, విశ్వక్సేనారాధనతో పూజా కార్యక్రమాలు మొదలయ్యాయి. ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు పద్మావతి, గోదాదేవి సమేత వేంకటేశ్వర స్వామి ఉత్సవ విగ్రహాల ఎదుట జ్యోతి ప్రజ్వలన చేసి వేడుకలను ప్రారంభించారు. భక్తులకు పండితులు రక్షబంధనం కట్టి ఉత్సవాల నిర్వాహణకు కంకణ బద్దులను చేశారు. సోమవారం ధ్వజారోహణం, యాగశాలలో అగ్నిప్రతిష్ఠ చేయనున్నట్లు ఆలయ అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు పంజాల అశోక్‌కుమార్ గౌడ్ తెలిపారు. ఉత్సవాల ప్రారంభ కార్యక్రమంలో కమిటీ ప్రధాన కార్యదర్శి మేజర్ వడ్డెపల్లి నరేందర్, మల్లారెడ్డి, తిరునగిరి దిలీప్ కుమార్, శనిగరపు సుజాత, పెద్ది అశోక్ కుమార్‌తోపాటు కార్యవర్గ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.



బ్రహ్మోత్సవాలను ప్రారంభిస్తున్న పండితులు

'కుడా' చైర్మన్‌కు సన్మానం



వెంకట్రామిరెడ్డిని సన్మానిస్తున్న నాయకులు

హసన్‌పర్తి: కుడా చైర్మన్‌గా నియమితులైన వెంకట్రామిరెడ్డిని కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆదివారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయనకు పుష్పగుచ్ఛాలు అందించి సన్మానించారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ మదన్‌గౌడ్, భగత్, పీఏసీఎస్ మాజీ చైర్మన్ లక్ష్మారెడ్డి, నాయకుడు మేకల రమేష్ పాల్గొన్నారు.

12శాతం రిజర్వేషన్ సాధనకు పోరాటం

హన్మకొండ: జనాభా దామాషా ప్రకారం ఎస్సీ వర్గీకరణ చేసి మాదిగలకు 12శాతం రిజర్వేషన్ కల్పించాలని మాదిగ జేఏసీ వ్యవస్థాపకుడు పిడమర్తి రవి డిమాండ్ చేశారు. హనుమకొండలో మాదిగ జేఏసీ జిల్లా కమిటీ సమావేశం ఆదివారం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ చేస్తానని మాట ఇచ్చిన బీజేపీ.. వర్గీకరణ చేయకుండా మోసం చేసిందని విమర్శించారు. వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో మాదిగల ఓట్లు దండుకోవడానికి బీజేపీ ప్రయత్నం చేస్తోందన్నారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్రంలో మాదిగల జనాభా 12శాతం ఉందని ఈ మేరకు రిజర్వేషన్ కల్పించాలని సూచించారు. ఈ లక్ష్య సాధనకు మాదిగ జేఏసీ పోరాటం చేస్తోందని వివరించారు. ఈనెలలో రాష్ట్రవ్యాప్తంగా ఆత్మీయ సమ్మేళనాలు పూర్తి చేసి, 30న హైదరాబాదులో మాదిగలతో బహిరంగ సభ నిర్వహించనున్నట్లు చెప్పారు. ఈ సమావేశంలో మాదిగ జేఏసీ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ బొల్లికొండ వీరేందర్, ఎంహెచ్‌పీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు మైస ఉపేందర్, ఎడ్ల మైపాల్, మంద ఆరోగ్యం, బైరపాక జోజి, బరిగల బాబు, సీనపెల్లి కృష్ణ, సిలుముల రాజు, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న పిడమర్తి రవి

రాజకీయ విలువలకు తిలోదకాలు



సమావేశంలో మాట్లాడుతున్న రవి

వరంగల్ చౌరస్తా: రాజకీయ విలువలకు బీజేపీ, కాంగ్రెస్ పార్టీ పాలకులు తిలోదకాలు ఇస్తున్నారనే విషయాన్ని బీఆర్‌ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్ తెలుసుకోవాలని ఎంసీపీఐ(యూ) రాష్ట్ర కార్యదర్శి గాదగోని రవి గుర్తుచేశారు. వరంగల్ అండర్ బ్రిడ్జికి సమీపంలోని ఓంకార్ భవన్‌లో ఐతం నాగేష్ అధ్యక్షతన ఎంసీపీఐ(యూ) వరంగల్ జిల్లా కమిటీ పార్టీ సమావేశం ఆదివారం జరిగింది. ఈ సందర్భంగా గాదగోని రవి మాట్లాడుతూ నేడు దేశంలో, రాష్ట్రంలో అధికారంలో ఉన్న బీజేపీ, కాంగ్రెస్ పార్టీలు రాజకీయ ఫిరాయింపులను ప్రోత్సహిస్తున్నాయని తెలిపారు. దిగజారుతున్న రాజకీయాలు చేస్తున్న ఆ పార్టీలు.. పార్టీ ఫిరాయింపుల్లో కేసీఆర్‌ను మించిపోయాయని విమర్శించారు. సమావేశంలో పార్టీ కేంద్ర కమిటీ సభ్యుడు గోనె కుమారస్వామి, నాయకులు పెద్దారపు రమేష్, నర్ర ప్రతాప్, బాబురావు, వంగల రాగసుధ, సుంచు జగదీశ్వర్, కందికొండ కుమారస్వామి, దామ సాంబయ్య, బత్తిని కుమారస్వామి, మాలి ప్రభాకర్, అప్పనపురి నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా గ్రాడ్యుయేషన్ డే



వేడుకలను ప్రారంభిస్తున్న డైరెక్టర్ వంశీ

కాజీపేట: కాజీపేట 62వ డివిజన్ సోమిడి శివారులోని తాళ్ల పద్మావతి ఒలింపియాడ్ పాఠశాలలో ఆదివారం గ్రాడ్యుయేషన్ డే వేడుకలను నిర్వహించారు. పాఠశాల డైరెక్టర్లు తాళ్ల వంశీ, చైతన్య కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి ఉత్సవాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి.

విప్లవ శ్రామికవర్గ ఉద్యమానికి మార్గదర్శి లింగమూర్తి



మాట్లాడుతున్న వెంకటేశ్వర్ రావు

వరంగల్ చౌరస్తా: విప్లవ శ్రామికవర్గ ఉద్యమానికి లింగమూర్తి అలియాస్ రామారావు మార్గదర్శి అని ఐఎఫ్‌టీయూ జాతీయ కమిటీ అధ్యక్షుడు సాదినేని వెంకటేశ్వరరావు అన్నారు. నగరంలోని 26వ డివిజన్ లక్ష్మీపురం కమ్యూనిటీ హాల్‌లో రాష్ట్ర అధ్యక్షుడు ఆరెల్లి కృష్ణ అధ్యక్షతన ఎఫ్‌టీయూ జాతీయ కమిటీ నాయకుడు కూరపాటి లింగమూర్తి సంతాన సభ ఆదివారం జరిగింది. ఈ సందర్భంగా లింగమూర్తి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం వెంకటేశ్వరరావు మాట్లాడుతూ నగరంలో వివిధ కార్మిక ఉద్యమాల్లో పనిచేస్తూనే విప్లవ కార్మిక సంఘాల నిర్మాణానికి లింగమూర్తి కృషి చేశారని గుర్తుచేశారు. ప్రభుత్వ నిర్బంధాన్ని ఎదుర్కొని అనేకసార్లు జైలుకెళ్లారని తెలిపారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షుడిగా, ఇప్పు జాతీయ కమిటీ నాయకుడిగా ఎదిగారని కొనియాడారు. సభలో ఐఎఫ్‌టీయూ జాతీయ కమిటీ సభ్యులు మోహన్, ఎండీ.రాశుద్దీన్, రామకృష్ణ, తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్, జడ సీతారామయ్య, అనురాధ తదితరులు మాట్లాడారు. కార్యక్రమంలో లింగమూర్తి కుటుంబ సభ్యుడు, జిల్లా అధ్యక్షుడు గంగుల దయాకర్, మానవ హక్కుల వేదిక జిల్లా నాయకుడు బండి కోటేశ్వర రావు, పీవైఎల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎలకంటి రాజేందర్, ఏఐకేఎంఎస్ నాయకుడు రాచర్ల బాలరాజు తదితరులు పాల్గొన్నారు.

పాట.. సామాజిక ఉద్యమానికి బాట

కాశిబుగ్గ: సామాజిక ఉద్యమాలను బలోపేతం చేయడానికి, ప్రజల్లోకి తీసుకుపోవడానికి పాట ఒక సాధనంగా ఉపయోగపడుతుందని ఆరె కుల సంక్షేమ సంఘం నాయకులు నాగుర్ల వెంకటేశ్వర్లు అన్నారు. వరంగల్ శివనగర్‌లోని సాయి కాన్వెన్షన్ హాల్‌లో బీసీ కులాల ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షుడు సోమిడి అంజన్‌రావు ఆధ్వర్యంలో రూపొందించిన సామాజిక ఉద్యమాల పాటల సీడీ ఆవిష్కరణ కార్యక్రమాన్ని ఆదివారం నిర్వహించారు. ముఖ్య అతిథులుగా ఆరెకుల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు శెట్టిపల్లి శివాజీ, నాగుర్ల వెంకటేశ్వర్లు హాజరై అంజన్ రావుతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర స్థాయిలో బీసీ జాబితాలో ఆరె కులం ఉన్నప్పటికీ కేంద్రంలో ఓబీసీ జాబితాలో లేకపోవడంతో ఆరె కులానికి తీవ్ర నష్టం జరుగుతోందన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ జేఏసీ రాష్ట్ర చైర్మన్ డాక్టర్ తిరునహరి శేషు, ప్రభాకర్, ఆరె కులస్తులు తదితరులు పాల్గొన్నారు.



పాటల సీడీని ఆవిష్కరిస్తున్న అతిథులు

కేదారేశ్వర ఆలయంలో అన్నదానం



అన్నదానం చేస్తున్న నిర్వాహకులు

మడికొండ: మహాశివరాత్రి ఉత్సవాల ముగింపు సందర్భంగా మడికొండ 64వ డివిజన్‌లోని కేదారేశ్వర స్వామి ఆలయంలో ఆదివారం మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో గుర్రం జ్యోతి, అమర్‌నాథ్, దువ్వ సందీప్, దువ్వ శ్రీకాంత్, దువ్వ కృష్ణ, సాయి, పవన్, స్థానికులు, తదితరులు పాల్గొన్నారు.

'ఉత్తమ' పద్మశాలి ఉద్యోగులకు సన్మానం



అవార్డు గ్రహీతలను సన్మానిస్తున్న పద్మశాలి కులస్తులు

వరంగల్: గణతంత్ర దినోత్సవం సందర్భంగా ఉత్తమ ఉద్యోగులుగా అవార్డు పొందిన పద్మశాలి ఉద్యోగులను సన్మానించారు. తెలంగాణ పద్మశాలి ఉద్యోగుల సంఘం ఉమ్మడి వరంగల్ జిల్లా ఆధ్వర్యంలో హంటర్‌రోడ్డులోని బీసీనేత హాస్టల్‌లో 'ఆత్మీయ అభినందన సభ'ను ఆదివారం నిర్వహించి అభినందించారు. తెలంగాణ పద్మశాలి ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షుడు కోడం రవిప్రకాష్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షుడు ఈగ వెంకటేశ్వర్లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఉత్తమ ఉద్యోగులుగా రాష్ట్ర, జిల్లా స్థాయి అవార్డు పొందిన సన్మాన గ్రహీతలు సాంబారి సంజయ్, కుసుమ సత్యనారాయణ, ఆడెపు వేణుగోపాల్, బిజ్జా వెంకటేశ్వర్లు, ముడుతనపల్లి రమేష్, బాలరాజు, బిట్ల దివాకర్‌రాయ్, ఆడెపు గణేష్, మేరుగు దుర్గాప్రసాద్, మిట్టపల్లి భాస్కర్, గురప్రు రమేష్, సామల శరత్‌చంద్రను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో సంఘం రాష్ట్ర, జిల్లా నాయకులు మార్గం ధర్మదేవ్, కుసుమ సత్యనారాయణ, తాటి దామోదర్, రాష్ట్ర ఉపాధ్యక్షులు పిట్ట ఉమాదేవి, చిందం లింగమూర్తి, గుర్రపు రాజమౌళి, సిరిమల్ల లింగమూర్తి, నల్ల మాధవి, సిరిపురం శేఖర్, చింతకింది శ్రీనివాస్, మాటేటి శివప్రసాద్, కుచన రాజు, దేవులపల్లి సాయిరాజ్, కందగట్ల రమాకాంత్, బూర తిరుపతయ్య, బూర రజిత, మంత్రి సతీష్ తదితరులు పాల్గొన్నారు.

ఆర్యవైశ్యుల సంక్షేమమే ధ్యేయం



మాట్లాడుతున్న మంచాల కృష్ణమూర్తి

ఖిలా వరంగల్: ఆర్యవైశ్యుల సంక్షేమాభివృద్ధే తన ధ్యేయమని సంఘం అధ్యక్షుడు మంచాల కృష్ణమూర్తి అన్నారు. వరంగల్ శివనగర్ ఆర్యవైశ్య పరపతి సంఘం భవనంలో సంఘ కార్యదర్శి అంచూరి కిశోర్ అధ్యక్షతన సంఘం సర్వసభ్య సమావేశం, వార్షికోత్సవాన్ని ఆదివారం నిర్వహించారు. కోశాధికారి ప్రవేశపెట్టిన వార్షిక నివేదికను సభ్యులు ఆమోదించారు. అనంతరం ఎన్నికల అధికారులు మానెపల్లి సుధాకర్, బొజ్జ రాజ్‌కుమార్ ఆధ్వర్యంలో నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎనుకున్నారు. సంఘ అధ్యక్షుడిగా మంచాల కృష్ణమూర్తి, ప్రధాన కార్యదర్శిగా అంచూరి కిశోర్‌కుమార్, కోశాధికారిగా అయిత కృష్ణమూర్తి, ఆర్యవైశ్య ట్రస్టు చైర్మన్‌గా యెన్నంపల్లి శ్రీధర్, ప్రధాన కార్యదర్శిగా ప్రతాపని రవీందర్, కోశాధికారిగా వేసాల జగదీశ్వర్, పరపతి సంఘం అధ్యక్షుడిగా ఉప్పుగల్లు సుధాకర్, కార్యదర్శిగా వంగపల్లి అశోక్, కోశాధికారిగా కూరగాయల శ్రీనివాస్ ఎన్నికయ్యారు. కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం ప్రతినిధులు ఒరిగంటి విమల, బెజగం రాధిక, సాయిరాం, రేపాల హరిప్రసాద్, చిదురాల శ్రీనివాస్, మంచాల రాణి, రావికంటి అశోక్, శ్రీదేవి, బచ్చు సూరయ్య, త్రివేణి, సుప్రజ, పబ్బ శివశంకర్, సభ్యులు పాల్గొన్నారు.

రాంగ్ రూట్‌లో ప్రయాణం

ప్రమాదమని తెలిసినా ఆగని రాకపోకలు



కాజీపేట: కాజీపేట పట్టణంలో ట్రాఫిక్ పోలీసుల సాక్షిగా పలువురు వాహనదారులు నిబంధనలకు విరుద్ధంగా రాంగ్ రూట్ (వ్యతిరేక దిశ)లో ప్రయాణిస్తున్నారు. రాంగ్ రూట్‌లో ప్రయాణం ప్రమాదమని తెలిసినా కొంతమంది తమ ఇష్టానుసారంగా రాకపోకలు సాగిస్తున్నారు. ప్రధాన రహదారిపై ట్రాఫిక్ పోలీసులు ఉన్నప్పుడు మామూలుగానే ప్రయాణిస్తూ వారు పక్కకు వెళ్లగానే రాంగ్‌రూట్‌లో దూసుకెళ్తున్నారు. ఆ సమయంలో సరైన ప్రయాణం చేసే వాహనదారులు వేగంగా రావడంతో చౌరస్తాలో నిత్యం ఏదో ఒక ప్రమాదం జరుగుతోంది. వ్యతిరేక దిశలో వాహనాల రాకపోకల వల్ల ప్రమాదం అని తెలిసినా ఎవరూ ఖాతరు చేయడం లేదు. ట్రాఫిక్ పోలీసులు ఇలాంటి వాహనదారులపై ప్రత్యేక దృష్టిని సారించి ప్రమాదాలను నివారించాలని పలువురు కోరుతున్నారు.

చదువుతో పాటు పలు రంగాల్లో రాణించాలి



వార్షికోత్సవంలో నృత్యం చేస్తున్న విద్యార్థులు

హన్మకొండ: విద్యార్థులు చదువుతో పాటు క్రీడలు, కళల్లోనూ రాణించాలని ఎంజీఎం ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ వి.చంద్రశేఖర్ అన్నారు. హనుమకొండలోని అంబేడ్కర్ భవన్‌లో చిల్డ్రన్స్ మాంటిస్సోరి స్కూల్ వార్షికోత్సవం ఆదివారం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థుల మనోవికాసానికి సాంస్కృతిక కార్యక్రమాలో ఎంతగానో దోహదపడతాయన్నారు. తల్లిదండ్రులు తమ పిల్లలకు చదువు ఒకటే కాకుండా వారి అభిరుచులకు అనుగుణంగా ప్రోత్సహించాలని సూచించారు. ఈ సందర్భంగా విద్యార్థులు చేసిన నృత్యాలు, సాంస్కృతిక ప్రదర్శనలు అలరించాయి. అనంతరం విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు. కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ ఎ.అశోక్‌రెడ్డి, ప్రిన్సిపాల్ ఎ.సులోచన, వి.దేవీప్రియ, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

రెడ్డి కార్పొరేషన్‌కు రూ.5వేల కోట్లు కేటాయించాలి

హన్మకొండ అర్బన్: రెడ్డి కార్పొరేషన్ ఏర్పాటుపై రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, మంత్రివర్గానికి పోస్టల్‌కాలనీ రెడ్డి మహాసభ ప్రతినిధులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపింది. హనుమకొండ పోస్టల్‌కాలనీలో ఆదివారం ఏర్పాటు చేసిన రెడ్డి మహాసభకు సంఘం అధ్యక్షుడు నల్లా రాజిరెడ్డి అధ్యక్షత వహించగా రాష్ట్ర, జిల్లా నేతలు పాల్గొన్న మాట్లాడారు. ఈ సందర్భంగా ఏడుగురు పేద విద్యార్థులకు విద్యాకోసం ఆర్థిక సాయం అందించారు. అనంతరం రాష్ట్ర నాయకుడు గోపు జైపాల్‌రెడ్డి మాట్లాడుతూ కార్పొరేషన్ ఏర్పాటుతో రెడ్డి కులస్తుల చిరకాల వాంఛ నెరవేరిందని, అయితే కార్పొరేషన్‌కు రూ.5 వేల కోట్లు కేటాయించి పరిపూర్ణం చేయాలని కోరారు. కార్యక్రమంలో రావుల నర్సింహారెడ్డి, జైహింద్ రెడ్డి, అధ్యక్షులు అర్జుల కిషన్‌రెడ్డి, తాటిపెల్లి గణపతిరెడ్డి, ప్రభాకర్‌రెడ్డి, సంజీవరెడ్డి, విద్యాసాగర్‌రెడ్డి, దామోదర్‌రెడ్డి తదితరులు ఉన్నారు.



మాట్లాడుతున్న జైహింద్‌రెడ్డి

ఒత్తిడిని జయించి పరీక్షలు రాయాలి

కాజీపేట అర్బన్: మైనార్టీ గురుకులలోని పదవ తరగతి విద్యార్థులకు ఆల్ ది బెస్ట్ స్టూడెంట్స్ అని మడికొండ ఎస్సై రాజాబాబు తెలిపారు. కాజీపేట మండలం కడిపికొండలోని మైనార్టీ గురుకుల పాఠశాలలోని పదవ తరగతి విద్యార్థులకు సోమవారం నుంచి ప్రారంభం కానున్న పదవ తరగతి పరీక్షల సందర్భంగా విద్యార్థులకు ఎస్సై పలు సూచనలు చేశారు. ఒత్తిడిని జయించి ప్రశాంతంగా పరీక్షలను రాయాలని సూచించారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎస్సై

నిరుపేదలకు ఇళ్ల స్థలాలు పంపిణీ చేయాలి

పరకాల: ఎన్నికల హామీల్లో భాగంగా అర్హులందరికీ ఇళ్ల స్థలాలు, ఇళ్ల నిర్మాణాలు చేపట్టాలని సీపీఐ (ఎంఎల్) లిబరేషన్ జిల్లా కార్యదర్శి రొయ్యల రాజు డిమాండ్ చేశారు. పరకాల శివారులోని రాజీపేటలోని 18,19 సర్వేనంబర్లలోని ప్రభుత్వ భూమిలో పార్టీ ఆధ్వర్యంలో ఆదివారం ఎర్ర జెండాలు పాతారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వం మాదిరిగానే ఇళ్లపై కాంగ్రెస్ ప్రభుత్వం కాలయాపన చేయాలని చూస్తే ఊరుకునేది లేదని హెచ్చరించారు. పేదల పక్షాన పోరాటాలు చేస్తామని అన్నారు. కార్యక్రమంలో సీపీఐ (ఎంఎల్) లిబరేషన్ పార్టీ కమిటీ సభ్యులు గోల్కొండ కుమార్, కిరణ్, కడారి మధు, మొగిలి, డి.రమేష్, సస్వేనా, మంజుల, తదితరులు పాల్గొన్నారు.